

రోజుకో మలుపు

- కాంగ్రెస్ కరీంనగర్ తెరపైకి కొత్త అభ్యర్థులు
- టికెట్ తమకే ఇవ్వాలంటున్న మృత్యుంజయం, దాసరి భూమయ్య
- హస్తం గూటికి 'ఆరెపల్లి'

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక వ్యవహారం జవాబుదొరకని బేతాళ ప్రశ్నలా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. కొద్దిరోజులు రెడ్డి అభ్యర్థి అని, మరికొన్ని రోజులు వెలమలకే అవకాశమని, చివరికి బీసీకే ఈ సీటని చర్చలు జరిగాయి. తొమ్మిదిసార్లు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై జాబితాలను విడుదల చేసినా కరీంనగర్ అభ్యర్థి ఎవరో తేలలేదు. చివరి దశలో ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావు, రుద్ర సంతోష్‌కుమార్‌తోపాటు తీన్మార్ మల్లన్న పేరు తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని బ్రాహ్మణులకు కేటాయించాలని అఖిల భారత బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. కరీంనగర్ జిల్లాశాఖ అత్యవసర సమావేశమై మాజీ శాసనసభ్యుడు కటకం మృత్యుంజయంకు ఈ టికెట్‌ను కేటాయించాలని ఏఐసీసీ అధినేత సోనియాగాంధీ, చీఫ్ మల్లికార్జున ఖర్గేను కోరారు. శాసనసభ్యుడిగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, సహకార బ్యాంకు జిల్లా, రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయనకు టికెట్ ఇవ్వడం సమంజసమని, రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి ఒక్క స్థానమైనా కేటాయించినట్లు అవుతుందని వారు కోరారు. కరీంనగర్ టికెట్‌ను తనకు ఇవ్వాలని ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారి దాసరి భూమయ్య కోరారు. బీసీలకే కరీంనగర్ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్న నేపథ్యంలో స్థానికేతరుడైన తీన్మార్ మల్లన్నకంటే తానే సరైన అభ్యర్థినని, తనకే అవకాశం కల్పించాలని ఆయన పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రతిపాదన ఉంచారు. ఈనెల 31న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుండగా ఆరోజైనా కరీంనగర్ అభ్యర్థి ఎవరన్న చిక్కుముడి వీడుతుందో లేదోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్, దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరెపల్లి మోహన్

● పెద్దపల్లి కోసం ఆరెపల్లి మోహన్ యత్నం

మానకొండూర్ మాజీ శాసనసభ్యుడు ఆరెపల్లి మోహన్ బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మానకొండూర్ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయ ఓనమాలు దిద్దుకున్న ఆయన సర్పంచుగా, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్‌గా, శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్‌గా ఆ పార్టీలో ఎదుగుతూ వచ్చారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో మోహన్ బీఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసినా నిరాశే ఎదురైంది. కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్షుడిగా తన ప్రత్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఉండడం, ఆయనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తారని భావించడంతో బీజేపీలో చేరారు. పార్టీ మారినా ఫలితం అనుకూలంగా రాకపోవడంతో నిరాశకు గురైన మోహన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలో చేరేందుకు ఆలోచించినా పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో ప్రయత్నాలు విరమించుకున్నారు. ప్రస్తుతం ఆయన చేరికకు కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుక్రవారం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ తెలంగాణ వ్యవహారాల సహ ఇంచార్జి రోహిత్ చౌదరి, డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఆరెపల్లి మోహన్ పేరును పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి అభ్యర్థిగా ఎంపిక చేయడానికి అధిష్ఠానం పరిశీలించే అవకాశమున్నదని ప్రచారం జరుగుతున్నది. ఈస్థానం నుంచి గడ్డం వంశీకృష్ణను అభ్యర్థిగా ఎంపిక చేసినా నియోజకవర్గంలో మెజార్టీ దళిత ఓట్లు ఉన్న మాదిగ సామాజికవర్గం ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నది. నియోజకవర్గంలో ఆ సామాజికవర్గానికి చెందిన పెద్దపల్లి టికెట్‌ను తమ సామాజిక వర్గానికే ఇవ్వాలంటూ ఆందోళనలు చేపడుతూ వస్తున్నారు. శుక్రవారం ఢిల్లీలో ఈ సామాజికవర్గానికి చెందిన ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు గజ్జెల కాంతంకే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. మాదిగ సామాజిక వర్గం నుంచి వస్తున్న డిమాండ్ నేపథ్యంలో రాష్ట్రంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన ఒక్కరికైనా అవకాశం కల్పించాలనే ఆలోచనకు కాంగ్రెస్ అధిష్ఠానం వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు అవకాశం కల్పిస్తున్నారా అన్న చర్చకు తెరతీసింది. ఇప్పటికే ఈ సామాజికవర్గానికి చెందిన గజ్జెల కాంతం, చలిమెల సుగుణకుమారి, వరప్రసాద్, ఆసంపల్లి శ్రీనివాస్, పెరిక శ్యాం టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పుడు ఆ వరుసలో ఆరెపల్లి మోహన్ కూడా చేరారు. మోహన్‌కు పెద్దపల్లి టికెట్ కాక పోయినా క్రియాశీల పదవినే కట్టబెట్టే అవకాశమున్నదని తెలుస్తున్నది.

'ఫ్రై' డే

- జిల్లా వ్యాప్తంగా దంచికొడుతున్న ఎండలు
- గంగాధరలో అత్యధికంగా 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత
- వెలవెలబోతున్న రోడ్లు
- తల్లడిల్లుతున్న ప్రజలు
- 5 టీఎంసీలకు చేరిన ఎల్ఎండీ నీటిమట్టం
- కరీంనగర్‌లో రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా



కరీంనగర్ టౌన్, మార్చి 29: ఎండలు దంచికొడుతున్నాయి... సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించారు. వేసవి ప్రారంభం నుంచే రోజురోజుకు పెరుగుతూ వస్తున్న ఉష్ణోగ్రతలు శుక్రవారం రికార్డు స్థాయిలో 41.4 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండవేడిమిని భరించలేక జనం తల్లడిల్లిపోయారు. జిల్లాలో అత్యధికంగా గంగాధర మండల కేంద్రంలో 41.4 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో 40.2, సైదాపూర్‌లో 40, కొత్తపల్లి, ధర్మారం, జమ్మికుంటలలో 39.8, మానకొండూర్‌లో 39.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గన్నేరువరం మం డలంలో 39.4 డిగ్రీలు, కొత్తపల్లి మండలం చింతకుంటలో 39.3, కరీంనగర్‌లో 39.2, తిమ్మాపూర్ మండలం రేణికుంటలో 39.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాలుగైదు రోజులుగా ఉదయం 10 గంటల వరకే 35 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరిపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతు న్నారు. జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళల్లో జనం లేక రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాత్రి 10 గంటల వరకు కూడా వేడి గాలులు వీస్తుండడంతో ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లను అధికంగా వినియోగించుకుంటున్నారు. తప్పనిసరిగా రోడ్లపైకి వస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో జిల్లాలోని లోయర్ మానేరు డ్యాం (ఎల్ఎండీ), చెరువులు, కుంటలతోపాటు వరదకాలువలో నీరు అడుగంటి పోయాయి. భూగర్భ జలాలు గణనీయంగా తగ్గి పోవడంతో సాగు, తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. 24.034 టీఎంసీ సామర్థ్యం కలిగిన లోయర్ మానేరు డ్యాంలో నీటిమట్టం 5.049 టీఎంసీలకు పడిపోయింది. దీంతో నగరంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు మొదలయ్యాయి. ప్రస్తుతం రోజు విడిచి రోజు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. మార్చి మూడో వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే మాసంలో తాగునీటి ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. మరో ఐదు రోజులపాటు ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



ఎల్ఎండీలో తగ్గిన నీటిమట్టం

ఆన్‌లైన్ తప్పిదాలతో తిప్పలు

- అర్హులైనా వర్తించని గృహజ్యోతి పథకం
- కార్యాలయాల చుట్టూ వినియోగదారుల ప్రదక్షిణలు
- మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచన

గణేశ్‌నగర్, మార్చి 29: రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లు జారీ ప్రక్రియను ప్రారంభించింది. వివిధ కారణాలతో అర్హులైన వారికి జీరో బిల్లు రాలేదు. ఆన్‌లైన్ తప్పిదాల ద్వారా అర్హులకు అన్యాయం జరుగుతోంది. గృహజ్యోతి కింద ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులకు 200 యూనిట్ల లోపు రీడింగ్ ఉంటే ఉచిత విద్యుత్ అమలు చేయాలనేది ఈ పథకం ఉద్దేశం. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారిపేర్లను జనవరిలోనే నమోదు చేశారు. డేటా ఆపరే టర్లకు సమయం తక్కు వగా ఇవ్వడంతో వారు వివరాలను హడా వుడిగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ ప్రక్రియలో తప్పులు దొర్ల డంతో చాలా మంది వివరాలు కనిపించలేదు. కొంత మందికి నాట్ అప్లై అని చూపిస్తోంది దీంతో వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారు. జిల్లా వ్యాప్తంగా చాలా మంది అర్హులు ఉన్నా వారికి ఉచిత విద్యుత్ అమలు కావడంలేదు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా ఆన్‌లైన్‌లో నమోదు కానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో ప్రజాపాలన మళ్లీ ఉంటుందని, అప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పింది. ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని అర్హులైన వినియోగదారులు కోరుతున్నారు.



భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



సీఎస్ఐ వెస్లీ కెథడిల్‌చర్చిలో బైబిల్ చదువుతున్న క్రైస్తవులు



గుడ్‌ఫ్రైడ్ సందేశం ఇస్తున్న ఫాస్టరేట్ చైర్మన్ పాల్ కొమ్మాల్

కరీంనగర్ కల్చరల్, మార్చి 29: జిల్లాలోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ఆరాధనలు, బృంద గీతాలు, గురువుల ప్రార్థనలు నిర్వహించారు. సీఎస్ఐ కెథడ్రిల్ చర్చిలో ఫాస్టరేట్ చైర్మన్ పాల్ కొ మ్మాల్ సందేశమివ్వగా కార్యదర్శి సీహెచ్ దేవదాసు, కోశాధికారి జి నిల్సన్, క్రిస్టియన్ కాలనీ వెస్లీ చర్చిలో ఫాస్టరేట్ చైర్మన్ డాక్టర్ ఎస్ జాన్, సి నారాయణ, కోశాధికారి సి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.



బైబిల్ పఠనంలో నిమగ్నమైన క్వాయర్ బృందం



గన్నేరువరంలో రోడ్డుపై బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

తిమ్మాపూర్ స్టేజీ వద్ద రోడ్డు పక్కన నిలబడ్డ ప్రయాణికులు

నిలువ నీడ కరువు

- బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- ఉన్న చోట నిరుపయోగం
- ఎండైనా, వానైనా రోడ్లపైనే బస్సుల కోసం ఎదురు చూపులు

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఆర్టీసీ బస్సులకు ఆదరణ పెరిగింది. పెద్ద ఎత్తున ప్రజలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో బస్ షెల్టర్ల లేవు. ఎండలు ముదరడంతో నిలువ నీడ కరువై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో షెల్టర్లు ఉన్నా అవి అనుకూలంగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి.



చిగురుమామిడి: సుందరగిరిలో రోడ్డుపై నిల్చున్న ప్రయాణికులు



మానకొండూర్‌లో నిరుపయోగంగా బస్టాండ్

చిగురుమామిడి, మార్చి 29: మండల కేంద్రంలో మినహా మిగతా గ్రామాల్లో బస్సు షెల్టర్లు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొండాపూర్, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ, ఇందుర్తి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో బస్సు షెల్టర్లు లేక, ఎండలో నిలబడలేక ప్రయాణికులు సతమతమవుతున్నారు. కొన్ని గ్రామాల్లో గతంలో బస్సు షెల్టర్లు నిర్మించినా పట్టించుకునేవారులేక శిథిలావస్థకు చేరుకున్నాయి.

గన్నేరువరం: మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. మండల కేంద్రానికి బస్‌లు తక్కువ సంఖ్యలో వస్తాయి. దీనికి తోడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రద్దీ ఎక్కువ కావడంతో స్థానికంగా బస్టాండ్ లేక ప్రయాణికులు రోడ్డు పక్కన ఉన్న దుకాణాల మెట్లపై కూర్చొని బస్సుల కోసం వేచి చేడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండైనా వానైనా ప్రయాణికులు నిలబడేందుకు బస్ షెల్టర్ లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. తాగునీరు వంటి సౌకర్యాలు లేక మహిళలు, పిల్లలు నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం లో ఎక్కడా బస్సుల టైం టేబుల్‌ను, బస్ స్టాప్‌లను సూచించే బోర్డులు సైతం ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ లేక బస్సులు నడిరోడ్డుపైనే నిలపడంతో ప్రమాదాలు జరుగు తున్నాయి.

● బస్టాండ్ ఒకచోట.. బస్సులు నిలిపేది మరో చోట

గంగాధర: గంగాధరలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. గంగాధర బ్లాక్, కొండన్నపల్లి, ఇస్లాంపూర్ గ్రామాల్లో బస్ షెల్టర్లు నిర్మించారు. బస్సులు నిలిపేచోట కాకుండా కొంత దూరంగా వాటిని నిర్మించడంతో నిరూపయోగంగా మారాయి. మధురానగర్ చౌరస్తాలో ఎండలోనే ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది.


రామడుగు: మండలంలోని గుండిలో ఆర్టీసీ బస్‌షెల్టర్ నిరుపయోగంగా తయారైంది. వివిధ గ్రామాల్లో బస్ షెల్టర్లు ఉన్నప్పటికి వాటిని ఉపయోగించుకోవడానికి ప్రయాణీకులు ఆసక్తి చూపించడం లేదు. గ్రామాలకు దూరంగా ఉండడం తోనే ఆసక్తి చూపించడం లేదని ప్రయాణీకులు తెలిపారు. రామడుగు, గోపాల్‌రావుపేట, షానగర్ గ్రామాలలో బస్ షెల్టర్‌లు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.

తిమ్మాపూర్: రాజీవ్ రహదారిని అనుకుని ఉన్న తిమ్మాపూర్ మండల కేంద్రంతోపాటు రహదారి వెంటఉన్న గ్రామాల వద్ద బస్ షెల్టర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రాజీవ్ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో బస్సులు వెళుతుంటాయి. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పెద్ద ఎత్తున ఆదాయం ఆర్టీసీకి వస్తున్నా ప్రయాణికులకు మాత్రం సౌకార్యాలు కల్పించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహాత్మానగర్, తిమ్మాపూర్‌లో రాజీవ్ రహదారికి అనుకొని అనేక ప్రభుత ప్రైవేటు కార్యలయాలు, విద్యాసంస్థలు ఉన్నాయి. నిత్యం ఉద్యోగులు, విద్యార్థులు బస్సుల్లో వస్తూపోతు ఉంటారు. బస్ షెల్టర్లు లేకపోవడంతో రోడ్ల పక్కన ఉండే చెట్ల నీడన నిలుచోవలసిన పరిస్థితి ఏర్పడింది.

● అలంకారప్రాయంగా..

మానకొండూర్: మానకొండూర్‌లో ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించి 24 ఏళ్లవతోంది. ఇప్పటికి బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లడం లేదు.. మండల కేంద్రంలో తూర్పు దర్వాజ, చెరువుకట్ట బస్టాండ్‌లుండగా తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన నిర్మించిన బస్టాండ్ ప్రయాణికులకు ఉపయోగపడడం లేదు. మండల కేంద్రానికి దూరంగా ఉంది.

● చొప్పదండి: పట్టణంలో ప్రయాణికులకు నీడ కరువైంది. బస్ స్టేషన్ ఉన్నప్పటికి పట్టణం విస్తీర్ణం పెరిగిపొగా ప్రయాణికులు తమ సమీపంలో ఉన్న బస్టాప్ వద్దకు వెళ్లి బస్‌లు ఎక్కుతున్నారు. ప్రధానంగా మార్కెట్ చౌరస్తాలో ప్రతినిత్యం వందలాది మంది కరీంనగర్, మంచిర్యాల వైపునకు ప్రయాణిస్తుంటారు. ఇక్కడ రెండు వైపులా బస్ షెల్టర్లు లేకపోవడంతో ఇబ్బందులకు పడుతున్నారు. గుమ్లాపూర్ క్రాస్‌రోడ్, కొలిమి కుంట వద్ద బస్ షెల్టర్లులు లేకపోవడంతో చెట్ల కింద నిలబడి బస్సుల కోసం ఎదురు చూసున్నారు.



రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు

కోరుట్ల, మార్చి 29: పట్టణ శివారులోని జాతీయ రహదారి సబ్‌స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం కోరుట్ల పట్టణం నుంచి మెట్‌పల్లి వైపు వెలుతున్న గూడపాటి దుర్గప్రసాద్, రాధ దంపతులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో దంపతులు తీవ్ర గాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు 108 సిబ్బందితో పాటు పోలీసులకు సమాచారం అందించారు. 108 సిబ్బంది క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో దంపతులను మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల అసుపత్రికి తరలించారు. దుర్గప్రసాద్-రాధ దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడకు చెందిన వారు కాగా 15 ఏళ్ల క్రితం మెట్‌పల్లి పట్టణంలోని నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నట్లు తెలిసింది.

వ్యభిచార గృహాలపై దాడులు

వేములవాడ, మార్చి 29: వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి ప్రాంతంలో గల వ్యభిచార గృహాలపై పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి యువతులకు మాయ మాటలు చెప్పి తీసుకువచ్చి బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నారన్న సమాచారం మేరకు డిఎస్పి కే నాగేంద్రచారి నేతృత్వంలో వేములవాడ పట్టణ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యభిచార గృహాల్లో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు యువతులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. వరంగల్, కొత్తగూడెం ప్రాంతాల నుంచి వారిని ఇక్కడికి తీసుకువచ్చినట్లు గుర్తించారు. అనంతరం వారిని సిరిసిల్లలోని సఖి సెంటర్‌కు తరలించారు. వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని డీఎస్పి నాగేంద్రచారి తెలిపారు.

ఏటీఎం దొంగల కోసం పోలీసుల గాలింపు

● బీహార్, ఉత్తరప్రదేశ్ గ్యాంగ్‌లపై పోలీసుల అనుమానం
● నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీమ్


దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

హుజూరాబాద్, మార్చి 29: పట్టణంలోని నడిబొడ్డున గల ఎస్‌బీఐ ఏటీఎంలో దొంగతనం చేసి పారిపోయిన వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇందుకోసం ఓ ప్రత్యేక పోలీస్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇప్పటికే బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన గ్యాంగ్‌లపై పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నెల 18న హుజూరాబాద్ కోర్టు సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ. 25లక్షల నగదును పెట్టి బ్యాంకు అధికారులు వెళ్లారు. రెండ్రోజుల అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మిషన్‌ను కట్ చేసి, అందులోని రూ. 8.64లక్షలు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. ఏటీఎం చోరీపై సీపీ అభిషేక్ మొహంతి పోలీసుల తీరుపై మండిపడ్డారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ బృందాలు తిరగకపోవడంతోనే ఈ దొంగతనం జరిగిందని, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఏసీపీ శ్రీనివాస్‌జీ, టౌన్ సీఐ బొల్లం రమేష్ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి పాత నేరస్థుల వివరాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఏటీఎంలో దొంగతనం జరిగిన రాత్రి సెల్‌ఫోన్ ఆధారంగా డేటా సేకరిస్తున్నారు. కానీ సదరు గ్యాంగ్ నిర్వాహకులు సెల్‌ఫోన్ వాడకుండా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. ఇటీవల పాత నేరస్థులు, జైలు నుంచి విడుదలైన వారి వివరాలను సేకరిస్తున్నారు. ఆరు నెలల క్రితమే హుజూరాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోని ఏటీఎంను పగలగొట్టిన విషయం మరువకముందే ఈ దొంగతనం జరగడం విశేషం. ఏటీఎం దొంగతనం పోలీసులకు సవాల్‌గా మారింది.

కన్నుల పండువగా నృసింహుడి రథోత్సవం


స్వామివారి రథయాత్రలో పాల్గొన్న ప్రజలు


స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు


స్వామివారిని దర్శనం చేసుకుంటున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణాహుతి అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ, శ్రీ వేంకటేశ్వర, శ్రీ రామలింగేశ్వర స్వామి వారల ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి బయటకు తీసుకొచ్చి రథాలపై ఆశీనులు చేశారు. భక్తులు క్యూలైన్ ద్వారా వెళ్లి స్వామి వారలను దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారల రథాలను క్షేత్రంలోని పుర వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారల రథాలను తిరిగి ఆలయం వరకు ఊరేగించారు. అర్చకులు రాత్రివేళలో చక్రతీర్థ స్నానానికై గోదావరి నదికి వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వధూవరులు ఇరువురికి పుష్పయాగం నిర్వహించారు.

యజ్ఞాచార్యులు కందాళై పురుషోత్తమా చార్యులు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణచార్య, నరసింహమూర్తి, అశ్విన్, వంశీకృష్ణ, విజయ్, మోహన్, నవీన్, అరుణ్, హరినాథాచార్య, ప్రదీప్ రాత్రి 8 గంటల వరకు ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐలు ఉదయ్‌కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహిం చారు. రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని స్వామి వారలను దర్శించుకున్నారు. అలాగే ఆల యంలో స్వామి వారిని దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్‌ను వేదపం డితులు, అర్చకులు ఘనంగా ఆశీర్వదించి, స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, ఆర్యవైశ్య, వర్తక సంఘాల పట్టణ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, పాల్గొన్నారు.



రథయాత్రను ప్రారంభిస్తున్న అర్చకులు


మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

బోయినపల్లి, మార్చి 29: ఓ వ్యక్తిని ఉపాధి కోసం గల్ఫ్‌కు పంపిస్తానని నమ్మించి డబ్బులు కాజేసి మోసం చేసిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు బోయినపల్లి ఎస్సై పృథ్వీదర్ గౌడ్ తెలిపారు. మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ చిరంజీవి అనే వ్యక్తిని కొనరావుపేట మండలంలోని గోత్రాల ప్రశాంత్ గల్ఫ్ పంపిస్తానని నమ్మించాడు చిరంజీవి వద్ద లక్ష పదివేల రూపాయలను తీసుకొని ప్రశాంత్ మోసం చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు ప్రశాంత్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్టు ఎస్సై తెలిపారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

మల్లాపూర్, మార్చి 29: మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులోని చెక్ పోస్టు వద్ద గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకున్నట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్పీ సన్‌ప్రీతిసింగ్ ఆదేశాల మేరకు మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ సిబ్బందితో మండలంలోని ఓబులపూర్ గ్రామ శివారులోని చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలను చేపట్టారు.

అదే సమయంలో అక్కడికి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని నార్నూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి రామేశ్వర్, బాలుడి సహాయంతో గంజాయిని తీసుకొని ద్విచక్ర వాహనంపై అక్కడి వచ్చారు. అక్కడ ఉన్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా ఎస్సై సిబ్బంది సహాయంతో వారిని పట్టుకున్నారు. నిందితులను విచారించగా వారి వద్ద ఐదు వేల రూపాయల విలువ గల 200 గ్రాముల గంజాయి దొరికింది. దీనిని మండలం లోని పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో గంజాయి విక్రయించడానికి తీసుకెళ్తతున్నట్లు తెలిపారు. వారి వద్ద గంజాయి, ద్విచక్రవాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న ఎస్సైతో పాటు సిబ్బంది కిరణ్‌కుమార్, రాజేష్, మారుతిలను జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐ అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

సిరిసిల్ల జిల్లాలో రూ. 2.96 లక్షలు పట్టివేత



ఎదురుగట్ల వద్ద పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ లక్ష రూపాయల నగదు


పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద నగదును పట్టుకున్న పోలీసులు

గంభీరావుపేట, మార్చి 29: గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి చెక్ పోస్టు వద్ద ఏలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ లక్ష 41 వేల నగదును పట్టుకున్నట్లు ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. కామారెడ్డికి చెందిన భరద్వాజ్ అనే వ్యక్తి ఆర్టీసీ బస్సులో లక్షా 41 వేలను ఏలాంటి ఆధారాలు లేకుండా తీసుకవెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు. పట్టుకున్న నగదును సీజ్ చేసి ఎలక్షన్ సెల్ రిటర్నింగ్ అఫీసర్‌కు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రుద్రంగి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రం శివార్లో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల రెండు జిల్లా సరిహద్దు చెక్ పోస్టును చందుర్తి సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా 55 వేల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్యూటీలో ఉన్న ప్రతీఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్, తదితరులు ఉన్నారు

వేములవాడ రూరల్: వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మారుతీ తెలిపారు. ఎదురుగట్ల వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా వేములవాడ పట్టణానికి చెందిన అబ్దుల్ రహీం లక్ష రూపాయలను కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మారుతీ మాట్లాడుతూ ఎన్నికల నియామవళి ప్రకారం ఒక వ్యక్తి సరైన ఆధారాలు లేకుండా 50 వేలకు మించి డబ్బును కలిగి ఉండవద్దన్నారు.

ఎస్సారెస్పీ డి-40 అనుబంధ కాల్వల ధ్వంసం

- పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులు
- 100 ఎకరాల పంటలకు ముప్పు

కోరుట్ల రూరల్, మార్చి 29: పట్టణ శివారులోని ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు అనుసందానంగా అధికారులు సాగు, తాగు నీటి సరఫరా కోసం చెరువులో నింపే విధంగా డి-40 కాల్వను నిర్మించారు. మండలంలో పలు గ్రామాలకు తాగు, సాగునీరు అందే విధంగా అనుబంధంగా కాల్వలను ఏర్పాటు చేశారు. మండలంలోని గుమ్లాపూర్, వెంకటాపూర్, మాదాపూర్, పైడిమడుగు శివారు వరకు డి-40 కాల్వకు పిల్ల కాల్వలను ఏర్పాటు చేసి సాగు నీటి సరఫరా చేస్తున్నారు. అదే విధంగా డి-40 కాల్వకు పలు ప్రాంతాల్లో పిల్ల కాల్వలను ఏర్పా టు చేసి వెంకటాపూర్ గ్రామ శివారులోని చింతల చెరువు వరకు కాల్వ నిర్మాణం చేసి సాగునీరుతో పాటు చెరువు నిండే విధంగా చర్యలను తీసుకున్నారు. ప్రస్తుతం కోరుట్ల పట్టణ శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాతంలో ఉన్న భూయజమానులు ఉప కాల్వకు ఏర్పాటు చేసిని పిల్ల కాల్వను ధ్వంసం చేసి కబ్జాకు చేసుకుంటున్నారు. అక్కడ ఉన్న బడా వ్యాపారులు తమ స్థలంలో ప్రహరీ నిర్మాణాలను చేపట్టారు. ప్రహరీ నిర్మాణంలో వారి భూమి నుంచి వెలుతున్న పిల్ల కాల్వను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేయగా కొందరు తాత్కాలికంగా కాల్వ నిర్మాణం చేసి కాల్వ భూమిని కబ్జా చేయడం విమర్శలకు తావిస్తోంది. దీంతో పట్టణ శివారు నుంచి మండలంలోని వెంకటాపూర్ ప్రాంతంలోని చింతల చెరువు వరకు సుమార్ వంద ఎకరాల వరకు పంట సాగుకు నీరు అందకా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. డి-40 కాల్వ వద్ద భూ యజమానల ఇలాంటి చర్యలకు పాల్పడడంతో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందక వంద ఎకరాల్లో పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


పిల్ల కాల్వను ధ్వంసం చేసి నిర్మాణం చేపడుతున్న ప్రదేశం

రాజన్న క్షేత్రంలో బలిహరణం

- స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

వేములవాడ, మార్చి 29: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శివకల్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం జంగమ అర్చకులు బలిహరణం ఘనంగా నిర్వహించారు. శివకల్యాణ ఉత్సవాల మూడోరోజు ఉదయం రాజరాజేశ్వరస్వామివారికి స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, అభిషేకములు, పారాయణములు నిర్వహించారు. అనంతరం అవాహిత దేవతాహోమము, ఔపాసనము, బలిహరణము గావించారు. అనంతరం రాత్రి స్వామివారి కల్యాణమంటపంలో సదస్యము నిర్వహించారు. ఆలయ అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

● **నేడు రథోత్సవం..**

వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శనివారం స్వామివారల రథోత్సవం నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే శివకల్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం పార్వతీరాజరాజేశ్వరస్వామివారల కల్యాణం నిర్వహించగా, శనివారం మధ్యాహ్నం గం.3-05లకు పార్వతీ రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంతపద్మనాభస్వామివారలను రథంపై పట్టణ వీధుల మీదుగా ఊరేగిస్తారు. రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణ మంటపంలో శృంగార వసంతోత్సవం నిర్వహిస్తారు.

● **భక్తుల సందడి..**

వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం శుక్రవారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. శివకల్యాణం ఉత్సవాల సందర్భంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి లఘు దర్శనం అమలు చేశారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయం సైతం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.


బలిహరణము నిర్వహిస్తున్న జంగమ అర్చకులు


హోమం నిర్వహిస్తున్న అర్చకులు


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

వరద కాలువకు నీటిని విడుదల చేయాలి


గంగాధరలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

గంగాధర, మార్చి 29: వరద కాలువకు నీటిని విడుదలచేసి పంటలను కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గంగాధర మండలం కురిక్యాల వరద కాలువపై బీజేపీ ఆధ్వర్యంలో నీటిని విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బీజేపీ నాయకులు మాట్లాడుతూ వరదకాలువపై ఆధారపడి సాగు చేసిన వేలాది ఎకరాల్లో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి దశలో నీరందక కళ్ల ముందే పంటలు ఎండుతున్నాయని, ప్రభుత్వం సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ధర్నాతో రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, ఆయా మండలాల అధ్యక్షులు అశోక్, రవీందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్‌గౌడ్, శ్రీపతి చంద్రశేఖర్, వినయ్ సాగర్, గుండారపు సంపత్, రేండ్ల శ్రీనివాస్, పంజాల ప్రశాంత్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల పట్టివేత

వీణవంక, మార్చి 29: మండలంలోని మామిడాలపల్లిలో పేకాట ఆడుతున్నారన్నా పక్కా సమాచారంతో పోలీసులు ఓ ఇంటిపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నామని ఎస్‌ఐ తోట తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి 11,930 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి వారిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, మార్చి 29: మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి మానేరు వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చల్లూరు గ్రామనికి చెందిన బొంగోని తిరుపతి మామిడాలపల్లి గ్రామానికి చెందిన పురంశెట్టి రవీందర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణ చేయడంతో వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాయపట్నంలో చైన్ స్నాచింగ్

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో అక్కలి అంతమ్మ అనే మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రెండు తులాల బంగారు పుస్తెల తాడును శుక్రవారం అపహరించారు. గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో దోసకాయలు విక్రయిస్తున్న అంతమ్మ వద్దకు బైక్‌పైన ఇద్దరు వ్యక్తులు వచ్చారు. అనంతరం దోసకాయలు కొనుగోలు చేసినట్లు నటించి డబ్బులు ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను తీసుకున్నారు. ఆమె మెడలోని రెండు తులాల బంగారు పుస్తెల తాడును వచ్చిన వ్యక్తులు స్నాచింగ్‌కు పాల్పడ్డారు. దీంతో బాధితురాలు బోరున విలపించి, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఉదయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

లింగంపేటలో వరుస చోరీలు

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని 10వ వార్డులో ఉన్న లింగంపేటలో వరుస చోరీలు జరిగాయి. రెండురోజులుగా దొంగలు విద్యుత్ కరెంటు మోటార్‌తో పాటు బోరు మోటారును అపహరించుకు వెళ్లారు. ఎలుకబావి వాడలో నూతనంగా నిర్మించిన ఓ గృహం వద్ద బోరు మోటారును అపహరించుకవెళ్లిన దొంగలు తాజాగా సిరికొండ ధర్మయ్యకు చెందిన వ్యవసాయ మోటారును అపహరించారు. దీంతో రైతులతో పాటు ప్రజలు ఆందోళనకు గురువుతున్నారు. పోలీసులు నైట్ బీట్లను మరింత పెంచి దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని కొరుతున్నా రు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒంటికి నిప్పంటించుకొని యువకుడి ఆత్మహత్య


కల్యాణ్‌రామ్ (ఫైల్)

రాయికల్, మార్చి 29: రాయికల్ పట్టణానికి చెందిన బుస్స కల్యాణ్‌రామ్(18) అనే యువకుడు మానసిక స్థితి సరిగా లేక ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. ఈ యువకుడి మృతదేహాన్ని ఇటిక్యాల గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫాంలో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాయికల్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాయికల్ పట్టణానికి చెందిన బుస్స కళ్యాణ్ రామ్ ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నాడు ఇతని మానసిక స్థితి బాగలేకపోవడంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర డిప్రెషన్‌లో ఉన్న కల్యాణ్ రామ్ గతంలో ఆత్మహత్యకు యత్నించగా కుటుంబసభ్యులు కాపాడారు. ఈ యువకుడు గురువారం రాత్రి ఇంట్లోంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతలోనే ఆ యువకుడు శవమై కనిపించాడని తెలిపారు. మృతుని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వడదెబ్బతో ఆశా కార్యకర్త మృతి


రాజేశ్వరి(ఫైల్)

తిమ్మాపూర్, మార్చి 29: మండలంలోని నేదునూర్ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కవ్వంపల్లి రాజేశ్వరి(43) వడదెబ్బతో మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కవ్వంపల్లి రాజేశ్వరి బుధవారం ఎండలో గ్రామంలో సర్వే నిర్వహించింది. సాయంత్రం అస్వస్థతకు గురికాగా కరీంనగర్‌లోని అసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. రాజేశ్వరికి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు.

● **రాజేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలి..**

ఆశా కార్యకర్త కవ్వంపల్లి రాజేశ్వరి పని ఒత్తిడి కారణంగా వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత డిమాండ్ చేశారు. శుక్రవారం వారు నేదునూర్‌లో రాజేశ్వరి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాజేశ్వరి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాయిని రజిత, ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మి, నాయకులు విజయ, స్వప్న, శ్వేత, రజిత, అంజలి పాల్గొన్నారు.

టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

కరీంనగర్ టౌన్, మార్చి 29: విద్యాహక్కు చట్టం-2009 అమలు కంటే ముందు నియామకమైన టీచర్లకు పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా నగరంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు వై ఉమారాణి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం-2009, ఒకటి ఏప్రిల్ 2010 నుంచి అమలులోకి వచ్చిందని, ఆ తేదీ కంటే ముందు నియామకమైన టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎం రఘుశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో రాష్ట్రంలో పాఠశాల విద్య అస్తవ్యస్తమైందని, ఈ ప్రభుత్వమైనా పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరారు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా జమ్మికుంట మండలం కోరపల్లి హైస్కూల్‌లో పనిచేస్తున్న ఆవాల నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు కె రాజమౌళి, ఏ దామోదర్, ఎస్ అంజయ్య, ఎ శ్రీనివాస్, కె కిషన్‌రెడ్డి, టి తిరుపతి, పి నర్సయ్య, వి రాంకిరణ్ పాల్గొన్నారు.

నగునూరు గురుకుల కళాశాలలో ఆన్‌లైన్ వర్క్‌షాపు

కరీంనగర్ రూరల్, మార్చి 29: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నగునూరులో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వర్క్‌షాపు నిర్వహించారు. ఎమర్జింగ్‌ట్రెండ్స్ ఇన్ మాథమెటిక్స్‌పై ఒక్కరోజు వర్క్‌షాపులో ప్రొఫెసర్లు అవగాహన కల్పించారు. వర్క్‌షాపుస్పీకర్‌గా వక్సెన్స్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌డాక్టర్ శంకర్‌రావు ముంజం వ్యవహరించారు. ఈ వర్క్‌షాపులో వివిధ యూనివర్సిటీలప్రొఫెసర్లు డాక్టర్ పి నర్సింహాస్వామి, డాక్టర్ సీరజ్ మన్సూస్, డాక్టర్ ఎల్ భాస్కర్ వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సుష్మ, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి కవిత, వర్క్‌షాపు కన్వినర్ ఎన్ మునీంద్ర, కె హిమబిందు, ఫిజికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

● రిటైర్డ్ సీఐ దాసరి భూమయ్య

సుభాష్‌నగర్, మార్చి 29: కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ టికెట్ తనకే ఇవ్వాలని రిటైర్డ్ సీఐ దాసరి భూమయ్య ముఖ్యమంత్రి కేసీఆర్, దీపాదాస్ మున్షీలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ టికెట్ తీన్మార్ మల్లన్నకు ఇస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. స్థానికేత రుడైన తీన్మార్ మల్లన్నకు కాకుండా స్థానికుడైన తనకు టికెట్ ఇచ్చినట్లైతే పూర్తి న్యాయం చేస్తానన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానని కోరారు.

కాంగ్రెస్ టికెట్ కోసం తెలంగాణ చౌక్‌లో దీక్ష

గణేశ్‌నగర్, మార్చి 29: కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ టికెట్ తనకు ఇవ్వాలం టూ బెజ్జంకి మండలానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమేష్ శుక్రవారం తెలంగాణ చౌక్‌లో దీక్ష చేపట్టాడు. తాను విద్యార్థి దశ నుంచే ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ చౌక్‌లో అనేక తెలంగాణ ఆందోళనల్లో పాల్గొన్నట్లు తెలిపారు. కరీంనగర్ లోక్‌సభ టికెట్ బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను కూడా బీసీ బిడ్డనే అన్నారు. న్యాయం జరగాలని దీక్ష చేపట్టినట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ అఖిల్ ఆకస్మిక మృతి



నివాళులర్పిస్తున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, మార్చి 29: కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు సయ్యద్ ఖాజా సైఫొద్దీన్ అఖిల్ శుక్రవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. ఆయనకు ఇటీవలనే గుండెసంబంధిత సమస్యలు రావటంతో గురు వారం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు. అక్కడి వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని సూచించారని, ఇంతలో గుండెపోటుకు గురై మర ణించాడని కాంగ్రెస్‌పార్టీ వర్గాలు తెలిపాయి. సయ్యద్ అఖిల్ కాంగ్రెస్ పార్టీలో గత 15 ఏళ్లుగా చురుకైన నాయకుడిగా పనిచేస్తున్నారు. 5 సంవత్సరాల నుంచి మైనార్టీ నగరశాఖ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. సయ్యద్ అఖిల్ మరణవార్త తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా, బీసీసం క్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి షబీర్‌అలీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలిచాల జగపతిరావు, తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అఖిల్ పార్థీవదేహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మల్యాల సుజిత్‌కుమార్, మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్‌రావు, వహాజుద్దీన్ తదితరులు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు.

డాక్టరేట్ ప్రదానం

కరీంనగర్ టౌన్, మార్చి 29: తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖమైన పాత్ర పోషించిన తొలి ఎంపీ కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి జీవితంపై పరిశోధన చేసిన ఈదులకంటి అనితకు డాక్టరేట్ ప్రదానం చేశారు. బద్దం ఎల్లారెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమంటూ ఆ మహనీయుడిపై సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామానికి చెందిన ఈదులకంటి ఈశ్వర్‌రెడ్డి రాధాదేవి కుమార్తె ఈదులకంటి అనిత కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నుండి ప్రొఫెసర్ పి.సదానందం గైడెన్స్‌లో 'ద రోల్ ఆఫ్ బద్దం ఎల్లారెడ్డి ఇన్ లెఫ్ట్ మూమెంట్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. డాక్టర్ ఈదులకంటి అనితను బద్దం ఎల్లారెడ్డి కుమారులు డాక్టర్ రాంరెడ్డి, డాక్టర్ సునిత, మనుమలు, మనుమరాలు, గ్రామ సర్పంచు, గ్రామస్థు లు అభినందించారు. సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

రామడుగు, మార్చి 29: మండలంలోని గోపాల్‌రావుపేటలో జరుగుతున్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్స వం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు గ్రామంలోని పురవీధుల గుం డా రథాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నార్ల రమేశ్, దోనపాటి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

రామడుగు ఎంపీపీపై నేడు అవిశ్వాస తీర్మానం

రామడుగు, మార్చి 29: రామడుగు ఎంపీపీ కలిగేటి కవితపై శనివారం స భ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. జనవరి 8న అవిశ్వాసం పెట్టేం దుకు సభ్యులు నిర్ణయించగా ఎంపీపీ హైకోర్టు నుంచి స్టే తీసుకరావడంతో స మావేశానికి బ్రేకులు పడింది. దీంతో కరీంనగర్ ఆర్డీవో 30న గ్రీన్ సిగ్నల్ ఇచ్చా రు. కాంగ్రెస్‌కు చెందిన వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్ నేతృత్వంలో 12 మంది సభ్యులు క్యాంపునకు వెల్లారు.

శిశుమందిర్‌లో విద్యా విషయక ప్రదర్శన



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జమ్మికుంట, మార్చి 29: జమ్మికుంట పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా విషయక ప్రదర్శన, పోషకుల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన యోగా నమస్కారాలు, యోగ చాప్, కోలాటం, చిరుతల భజన, సాంస్కృ తిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రధానవక్తగా హాజరైన డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్య అవసరం అన్నారు. అది ఒక సరస్వతి శిశు మందిరాల్లో మాత్రమే లభిస్తుం దన్నారు. కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ల రాజమౌళి, డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కన్నబోయిన తిరుపతి, ఆవాల రాజిరెడ్డి, శీలం శ్రీని వాస్, ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, గుండా తిరుపతయ్య, బాదం రమేష్, రావికంటి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న చిన్నారులు

ప్రయాణికుడి బ్యాగ్ అప్పగింత

కరీంనగర్ క్రైం, మార్చి 29: కరీంనగర్‌లో ఒక ఆటోలో ప్రయాణికుడు శుక్రవారం తన బ్యాగ్‌ను మరచిపోగా ఆటోడ్రైవర్ నిజాయితీగా ఆ బ్యాగ్‌ను ట్రాఫిక్ ఎస్ఐ ఇషాక్‌కు అందించాడు. ప్రయాణికుడిని గుర్తించి బ్యాగ్‌ను తిరిగి అప్పగించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



హుజూరాబాద్ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు



ఎల్ఎండిలోని సీఎస్ఐ ఆల్‌సెయింట్ చర్చిలో వాక్యసందేశాన్ని అందిస్తున్న పాస్టర్



జమ్మికుంటలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

హుజూరాబాద్, మార్చి 29: హుజూరాబాద్ పట్ట ణంలోని సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్ర వారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పాటలు పాడి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సిలువ ధ్యానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ సతీష్‌కుమార్, సొల్లు బాబు, ప్రియాంక-శరణ్, సునీత, రవీందర్, శ్రీలత, సబిత-ప్రతాప్, శోభ-జాన్సన్, జ్యోతి, భావన, నీలమ్మ, శైలజ, కనకలక్ష్మి, సురేఖ, పుష్పలత, ప్రభా వతి, సంపత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్ రూరల్‌లో...

హుజూరాబాద్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో చర్చిల్లో గుడ్ ఫ్రైడ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోకలపల్లిలోని యెహో వా నిస్సి పార్థన మందిరంలో చర్చి పాస్టర్ జకార్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

● శంకరపట్నంలో...

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు, ఎరడ పల్లి, కాచాపూర్, లింగాపూర్, ముత్తారం, ధర్మారం, కన్నాపూర్ తదితర గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సంబరాలు జరిపారు.

● సైదాపూర్‌లో..

సైదాపూర్: సైదాపూర్ మండలంలోని అన్ని చర్చి ల్లో క్రిస్టియన్లు గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. బైబిల్ పఠనం చేసి దైవ సన్నిధిలో ఉండే సేవా భావాలను వివరించారు.

● తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్: మండల వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. ఎల్ఎండి కాలనీలో గల సిఎస్ఐ ఆల్ సెయిం ట్ చర్చిలో శుక్రవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ, ఏసు క్రీస్తు సిలువపై మాట్లాడి న ఏడు మాటలను ధ్యానించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్‌సె యింట్ చర్చి పాస్టరేట్ చైర్మన్, రెవరెండ్ రెడ్డిమల్ల ప్రసాద్ తన వాక్య సందేశాన్ని అందించారు. కార్యక్ర మంలో చర్చి సంఘ పెద్దలు, వివిధ గ్రామాల క్రైస్త వులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో...

జమ్మికుంట రూరల్: జమ్మికుంట మండలం, పట్టణంలో చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘణంగా నిర్వహించారు. మారుతినగర్‌లోని గెత్సె మనే ప్రార్థన మందిరంలో కరుణపురం పాస్టర్ జోజి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మానకొండూర్‌లో...

మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం ఘనం గా జరుపుకున్నారు. మానకొండూర్, గంగిపల్లి, అ న్నారం, వెల్ది, కొండపల్కల, పోచంపల్లి, గ్రామాల్లోని చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రామడుగులో..

రామడుగు: మండలంలోని రామడుగు గోపాల్ రావుపేట, దేశరాజ్‌పల్లి, వెదిర, గుండి, వెలిచాల గ్రా మాల్లోని చర్చిలలో క్రైస్తవులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు అబ్రహం, పాల్, డేవిడ్, క్రాంతికుమార్, మోజెస్ ఏలియా, టైటాస్ ఉన్నారు.

గంగాధరలో..

గంగాధర: గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు రెవ. బీమ్‌నాయక్, దర్మతేజ, యాది ప్రకాశ్, పీటర్, యాకోబు పాల్గొన్నారు.

వీణవంకలో..

వీణవంక: మండల కేంద్రంతో పాటు చల్లూరు, ఎల్బాక, బేతిగల్, రెడ్డిపల్లి గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బీజేపీ సూక్ష్మ విరాళాల ప్రచారం



హుజూరాబాద్‌లో సూక్ష్మ విరాళ యాప్‌ను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి



ప్రచారాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌కుమార్

హుజూరాబాద్, మార్చి 29: హుజూరాబాద్ పట్టణంలో మాజీ ప్రధాని వాజ్‌పే యి జయంతి సందర్భంగా శుక్రవారం సూక్ష్మ విరాళ ప్రచారాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సూక్ష్మ విరాళాలు బీజేపీ పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతి పరులు రూ.5నుంచి మీకు తోచినంత నమో యాప్‌లోని డోషన్ మాడ్యుల్ ద్వారా విరాళాలు అందించవచ్చన్నారు. భారత దేశంలో అత్యధికంగా కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అన్నారు. ప్రజలందరూ సూక్ష్మ విరాళాల్లో భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో సంపత్‌రావు, మాడ గౌతమ్‌రెడ్డి, నర్సింహారాజు, బింగి కరుణాకర్, పైళ్ల వెంకట్‌రెడ్డి, వేణు, మల్లేష్, ఆదిరెడ్డి, తిరుపతిరెడ్డి, శశిధర్, ప్రభాకర్, రాజు, దేవేంద్ర, రాజశేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌నగర్: భారతీయ జనతా పార్టీ సూక్ష్మ విరాళ ప్రచారాన్ని శుక్రవారం బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. కరీంన గర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ప్రవీణ్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పే యి జయంతిని పురస్కరించుకుని బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక సూక్ష్మ విరాళం ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయ కులు, సానుభూతిపరులు, దాతలు, రూ. 5, 50, 100, 500, 1000 రూపా యల ను సహకార ఎంపికల నుంచి ఎంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజే పీ నాయకులు ప్రఫుల్, పురం హరి, కొలగాని శ్రీనివాస్, హరిప్రసాద్,నరేందర్, రవీం దర్, గుజ్జేటి శివకుమార్, తోటఅనిల్, సుధాకర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు

- పార్టీలు మారే వారంతా పవర్ బ్రోకర్స్ - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు

మానకొండూర్, మార్చి 29: బీఆర్ఎస్ పార్టీలో పదవులను అనుభవించి పవర్ బ్రోకర్స్ పార్టీలు మారిన తెలంగాణ ప్రజ లు కేసీఆర్ వెంటే ఉన్నారని బీఆర్ఎస్ జి ల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అ న్నారు. మానకొండూర్‌లోని పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. బీఆర్ఎస్‌లోని చెత్తాచెదారం వెళ్లి పోవడానికి కేసీఆరే గేట్లు తెరచారని అ న్నారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయిన వా రికే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు టికెట్లు ఇ స్తున్నారని అలాంటి వారిని ఓడించాలని ఆయన కో రారు. పది సంవత్సరాలు పార్టీలో వివిధ పదవుల ను అనుభవించి పదవుల కోసం పార్టీలు మారుతు న్నారని ఆరోపించారు. కార్యకర్తలతో నిర్మాణం అయి



సమావేశంలో మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు

న బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల మద్ద తు ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే, కడియం శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు కే శవరావుతో పాటు పార్టీని వీడిన వారికి కేసీఆర్ ఎం తో గుర్తింపు ఇచ్చిన విషయం ప్రజలకు తె లుసన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అమ్ముడు పోయి నీచ రాజకీయం చేస్తున్నారని అ లాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చె ప్తుతారని అన్నారు. ఎంపీ ఎన్నికల అనం తరం కాంగ్రెస్ పార్టీ హామీల అమలుపై ని రంతర పోరాటం చేస్తామన్నారు. జరగబో యే ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చా రు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలి పించి కేసీఆర్‌కు కానుక అందిస్తామని అ న్నారు. సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శే ఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అమీరుల్లాఖాన్, మాజీ స ర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, మండల మాజీ అధ్య క్షుడు శాతరాజు యాదగిరి పాల్గొన్నారు.

వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం

హుజూరాబాద్, మార్చి 29: రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కల్వ సుజాతను శుక్రవారం సత్కరించినట్లు హుజూరాబాద్ పట్టణానికి చెందిన ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు తాటిపల్లి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సుజాతను మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఆర్యవైశ్య కులస్థుల కోసం కృషిచేయాలని ఆమెను కోరినట్లు రాజన్న తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గన్నేరువరం, మార్చి 29: మండలంలోని గునుకుల కొండాపూర్‌లో బెజ్జంకి ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి శుక్రవారం ప్రాంభించారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు 12 వేల రూపాయలను ముస్కు ఉపేందర్‌రెడ్డి, రన్నరప్‌కు ఆరు వేల రూపాయలను కొమ్మెర రవీందర్‌రెడ్డి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీకాంత్, మాతంగి అనిల్, కల్లెం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏప్రిల్ 15 వరకు సాగునీటిని విడుదల చేయాలి

హుజూరాబాద్ రూరల్, మార్చి 29: హుజూరాబాద్ నియోజకవర్గ రైతాంగానికి ఏప్రిల్ 15వరకు ఎల్ఎండీ నుంచి సాగునీటిని అందించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చేతికొచ్చిన పంటలు కళ్ల ముందే ఎండుతుంటే కాలువలో కనుమరుగైన నీళ్ల రైతుల కళ్లలో కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో కనిపించిన జలదృశ్యాలు కాంగ్రెస్ పాలనలో కనుమరుగయ్యాయని తెలిపారు. ప్రాజెక్టుల నుంచి నీళ్ల వదలాల్సిన ప్రజాప్రతినిధులు ముఖం చాటేయడంతో కాలువలన్నీ బోసిపోయాయని పేర్కొన్నారు. వరి చేనులు పొట్ట దశలో ఉన్నాయని, పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

సహకార సంఘం బలోపేతానికి తోడ్పడాలి

మానకొండూర్, మార్చి 29: స హకార సంఘం బలోపేతానికి స భ్యులు సహకారం అందించాలని సింగిల్‌విండో చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి సూచించారు. మండ లంలోని లక్ష్మీపూర్‌లో ఊటూర్ స హకార సంఘం సర్వసభ్య సమా వేశం శుక్రవారం జరిగింది. ఈ స మావేశంలో పెట్రోల్ బంకు పునః నిర్మాణం, ధాన్యం కొనుగోళ్ల సజావుగా జ రిగేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూ చించారు. లక్ష్మీపూర్‌లోని పెట్రోల్ బంకుపై అధికారులకు ఫిర్యాదు చేసినా డైరెక్టర్ల పనితీ రుపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంఘం పరిధిలోని ఐదు గ్రామాల్లో రైతుల కు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. అంతకుముందు ఓ వర్ డ్యూను వసూలు చేయకపోవడంపై అ సంతృప్తి వ్యక్తం చేసి ఎనిమిది మంది డైరెక్ట ర్లు నిరసన వ్యక్తం చేసి రైతుల గ్యాలరీలో కూర్చున్నారు. సంస్థకు చెల్లింపులు చేయని వారిపై చెక్ బౌన్స్ కేసు వేసేందుకు వెనకడు గు వేసేది లేదని చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రె డ్డి రైతులకు భరోస ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, డైరె క్టర్లు కార్యనిర్వహానాధికారి మిట్టపల్లి రవీంద ర్, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ప్రదీప్‌రెడ్డి

ఉపాధి కూలీలకు రోజుకు ఆరు వందలు ఇవ్వాలి

భగత్‌నగర్, మార్చి 29: ఉపాధిహామీ కూలీలకు కొల తల నిబంధనలు లేకుండా ప్రతి రోజుకూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రకార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు 2024-25 సంవత్సరంలో 28 రూపాయల వేతనం పెంచుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తో కూలీలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. కొత్త నిబంధనలు తీసుకు వచ్చి కూలీలను శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కూలీ రేటును రోజు వారీగా ఆరువందలు పెంచుతూ, పని గ్యారెంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం

కరీంనగర్ రూరల్, మార్చి 29: కాంగ్రెస్ పార్టీ కరీం నగర్‌రూరల్ మండల సమావేశం మండల కాంగ్రెస్ అధ్య క్షుడు కాంరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని జ్యోతిన గర్‌లో నిర్వహించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. కరీంనగర్‌రూరల్‌మండల కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, ఎస్సీ సెల్ కన్వినర్ అంజయ్య, మండల ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

కరీంనగర్ అర్బన్, మార్చి 29 : తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌ను డీసీసీ ఉపాధ్యక్షులు మల్యాల ఉజిత్‌కుమార్ శుక్రవారం కలిసి సన్మానం చేశారు. చైర్మన్‌గా నియామకం అయిన తరువాత దీపక్ జాన్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వక కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సుజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పేద క్రైస్తవులు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక సమస్యలపై రాబోయే రోజుల్లో దీపక్ జాన్ కార్యాచ రణ ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.



దీపక్ జాన్‌ను సన్మానిస్తున్న ఉజిత్‌కుమార్

నెంబర్‌ప్లేట్ టాంపరింగ్ వాహనాలకు జరిమానా

కరీంనగర్ క్రైం, మార్చి 29 : నెంబర్‌ప్లేట్ టాంపరింగ్, సౌండ్‌పొల్యూషన్‌లపై కరీంనగర్‌లో ట్రాఫిక్ సీఐ కరీం ఉల్లాఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీలలో నిబంధనలు ఉల్లంఘించిన 54 వాహనాలకు ఆన్‌లైన్ ద్వారా జరిమానా కట్టించారు.

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మంత్రి పొన్నం ప్రగాఢ సానుభూతి

కరీంనగర్ అర్బన్, మార్చి 29: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తండ్రి, సీనియర్ న్యాయవాది మాకునూరి హనుమంతరావు అనారోగ్యంతో శుక్రవారం మరణించగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు. హను మంతరావు మృతి తీరనిలోటని పేర్కొన్నారు.

పరస్పరం కేసులు నమోదు

కరీంనగర్ క్రైం, మార్చి 29 : హుస్సేనిపుర ప్రాంతంలో రెండు రోజుల కిందట(27న) జరిగిన గొడవకు సంబం ధించి స్థానిక ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామని మూడో ఠాణా సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. గొడవలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని, ఈ మేరకు శుక్రవారం వచ్చిన ఫిర్యాదుతో ఇరువర్గాలకు చెందిన కొందరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. షేక్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎండీ అబ్బాస్ షఫీ, ఎండీ అజార్‌దబీ, ఎండీ షాజ్, ఎండీ ఆరిఫ్జబీర్, ఎండీ షాబా జ్‌లపై కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే ఎండీ అబ్బాస్ షమీ ఇచ్చిన ఫిర్యాదుపై షేక్ హమీద్, షాహబాజ్, బారి, సిరాజ్, షేక్ హర్షద్‌లపై కేసు నమోదు చేవామని తెలిపారు.

హత్య కేసులో నిందితుల రిమాండ్

కరీంనగర్ క్రైం, మార్చి 29 : కరీంనగర్ సుభాష్‌నగర్‌లో బుధవారం రాత్రి తోట హేమంత్‌ను కొట్టి హత్య చేసిన కేసులో నిందితులు ముగ్గురిని శుక్రవారం రిమాండ్‌కు జైలుకు తరలించామని మూడో ఠాణా పోలీసులు తెలి పారు. హేమంత్‌ను కొట్టి చంపిన అతని భార్య రహితితో పాటు ఆమెకు సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూ రిటీగార్డులు కుంభం సాయి కిరణ్, ఆరుమూళ్ల నవీన్‌లను కోర్టులో మాజరుపరచి జడ్జి ఆదేశాలతో జైలుకు తర లించినట్లు తెలిపారు.

వొడితెల ప్రణవ్‌కు సోలార్ టోపీ బహుకరణ



ప్రణవ్‌కు సోలార్ టోపీని అందిస్తున్న రాంబాబు

హుజూరాబాద్‌రూరల్, మార్చి 29: మండలంలోని సింగాపూర్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌కు టోపీ రాంబాబు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలుసుకున్నారు. వేసవి కాలంలో వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సోలార్ టోపిని వొడితెల ప్రణవ్‌కు అందజేశారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డికి సోలా ర్ టోపీని అందజేసేందుకు తనకు అవకాశం కల్పిం చాల ని ప్రణవ్‌ను కోరగా సానుకూలంగా స్పందించి బహుక రించేందుకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

కరీంనగర్ టౌన్, మార్చి 29: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకు న్నారు. శుక్రవారం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి కల్యాడపు ఆగయ్యతో కలిసి పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశం, రమేశ్, రాజమల్లయ్య, శ్రీనివాస్, సతీష్, మారుతి, మల్లేశం, కాంతయ్య, నారాయణ, అంజయ్య, శ్రీపతి, రాజమల్లు, లక్ష్మీపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండలాధ్యక్షుడు మల్యాపురం రాజేశం ఆధ్వర్యంలో శుక్రవారం గంగాధరలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, టీడీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకు లు వైద భూపతి, జనార్దన్, బాబు, హన్మంతు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.